
www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
శనివారం 08.02.2025

విలేఖరులు కావలెను


కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసెందుకు
జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను.
తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు..
సమకాలీన రాజకీయాలు, సామాజిక
అంశాలపై అవగాహన ఉండి..
రియగల వారికి 'కలంజ్యోతి'
సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003

## రాహుల్‌గాంధీకి నాకు మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు

న్యూ ఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి నాకు మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ఇద్దరి మధ్య సాన్నిహిత్యం ఉందన్నారు. శుక్రవారం రాహుల్‌గాంధీ తనకు అపాయింట్ మెంట్ ఇవ్వలేదనే వార్తలో నిజం లేదన్నారు. అసలు తాను రాహుల్ అపాయింట్‌మెంట్ కోరలేదన్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షితో కలిసి ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం అక్కడ మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనని స్పష్టత ఇచ్చారు. ప్రతిపక్ష నేతల కేసుల విషయంలో చట్ట ప్రకారం ముందుకు వెళతామని అన్నారు. తనకు ఉన్న అవకాశం మేరకు అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నానని చెప్పారు. కులగణన ఆషామాషీగా చేసింది కాదన్న ఆయన పకడ్బందీగా చేశామన్నారు. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చిందన్నారు. ఈ నెల 9 వరకు ఈ విషయంపై ప్రకటన ఉంటుందన్నారు. అంతకు ముందు పార్లమెంట్‌లో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను రేవంత్ రెడ్డి కలిశారు. కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా చర్చించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం, పార్టీ పని తీరు, తాజా రాజకీయ పరిస్థితులపై ముఖ్యమంత్రి ఖర్గేకు వివరించారు.



# మా ఇద్దరి మధ్య గ్యాప్ లేదు

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



# పోరుకన్నా.. ఊరు మిన్న..

### నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

## మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవండి

కలంజ్యోతి, నిర్మల్ : ప్రస్తుతం తీవ్రవాద ఉద్యమం మునిగిపోతున్న ఓడ అని, అందులో ప్రయాణించి అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకోవద్దని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. తీవ్రవాదం వదలి జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు పిలుపునిచ్చారు. పోరు కన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి కార్యక్రమం లో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం బావాపూర్ ఆర్ లో శ్రీనివాస్ అనే యూజీ క్యాడర్ కుటుంబ సభ్యులను ఎస్పీ శుక్రవారం కలిశారు. ఈ క్రమంలో శ్రీనివాస్ తల్లిని ఓదార్చారు. తనకు కొరివి పెట్టడానికి ఎవరూ లేరని, చనిపోయే లోపు తన కుమారుడిని చూడాలన్న ఆమెను ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక తల్లిగా ఇంకో తల్లి ఆవేదనను అర్థం చేసుకొన్నానని తెలిపారు. తన కుటుంబ సభ్యుల కోసం మావోయిస్టు పార్టీని విడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంతంగా జీవనాన్ని గడపాలని శ్రీనివాస్ కు విజ్ఞప్తి చేశారు. శ్రీనివాస్ పునరావాసానికి సంబంధించి అన్ని ప్రతిఫలాలను అందించేందకు చర్యలు చేపడతామన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి రెండు నెలలకు సరిపడినంత సరుకులు అందజేశారు. కార్యక్రమంలో నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా, ఖానాపూర్ సీఐ సైదారావు, ఎస్సైలు, గ్రామ పెద్దలు ఉన్నారు.



# ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారు?

### కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫైర్

- ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం
- బీసీలకు ఇది తీరని అన్యాయం
- ఈ విధానం దేశంలో ఎక్కడా లేదు

2లో

2
కలంజ్యోతి
శనివారం 08.02.2025

# ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారు?

## కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫైర్




- ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం
- బీసీలకు ఇది తీరని అన్యాయం
- ఈ విధానం దేశంలో ఎక్కడా లేదు
- దీనిపై రాహుల్ గాంధీ వివరణ ఇవ్వాలి
- అసలు కుల గణన జరిపిన విధానమే సరిగా లేదు
- 50 శాతం ఇళ్లకు సర్వే సిబ్బంది వెళ్లనేలేదు
- బీసీ సంఘాలు అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవాలి

**న్యూఢిల్లీ :** హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని ఏ చట్టంలో ఉందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముస్లింలను బీసీల్లో ఎలా కలుపుతారని నిలదీశారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. దీనిపై రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. అసలు కులగణన జరిపిన విధానమే సరిగా లేదన్నారు. 50 శాతం ఇళ్లకు సర్వే సిబ్బంది వెళ్లనేలేదని ఆరోపించారు. తెలంగాణలో కుల గణన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్య వల్ల బీసీల సంఖ్య తగ్గిందన్నారు. ఇది చాలా విచారకరమన్నారు. తూతూ మంత్రంగా సర్వే చేశారని విమర్శించారు. ఈ సర్వేపై అనేక బీసీ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు.

**ఈ విధానం దేశంలో ఎక్కడా లేదు!**

తెలంగాణలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ సర్కార్.. ముస్లిం బీసీ, హిందూ బీసీలు అని కొత్త పాలసీ తెచ్చిందని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి విధానం దేశంలో మరెక్కడా లేదని స్పష్టంచేశారు. ప్రజలను కులం, మతం పేరుతో విభజించడం కాంగ్రెస్ పార్టీకి, రాహుల్‌గాంధీకి అలవాటేనని దుయ్యబట్టారు. తమకు న్యాయం కావాలని ఓ వైపు బీసీలు కొట్లాడుతుంటే ముస్లింలను తీసుకొచ్చి బీసీల్లో కలపడం ద్వారా వారికి కాంగ్రెస్ పార్టీ మరింత అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ఇది పూర్తిగా బీసీ వ్యతిరేక విధానం అని తేల్చిచెప్పారు.




## గీతా కార్మికుడికి పరామర్శ

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** ఇటీవల చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికులు మండ నరేందర్ గౌడ్ ప్రమాదశాత్తు తాటి చెట్టుపై నుంచి జారిపడి తీవ్ర గాయాలతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, ఉప్పరపల్లి గ్రామ అధ్యక్షుడు వట్టే తిరుపతిరెడ్డి, నాయకులు వట్టి శ్రీనివాస్ రెడ్డి క్షత్రగాత్రుడిని పరామర్శించారు. ప్రభుత్వం తరపున అండగా ఉంటామన్నారు.



## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలం ముత్యంపేటకు చెందిన మల్యాల నరేష్ ప్రైవేట్ బ్యాంక్ ఉద్యోగి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి సతీమణికి ఇటీవల ఆపరేషన్ జరగడంతో వారి కుటుంబాన్ని, పాత్రికేయుడు పొన్నగంటి అజయ్ తండ్రి అంజయ్య ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ముత్యపు శంకర్ గౌడ్, దారం ఆదిరెడ్డి, మ్యాక లక్ష్మణ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, శనిగారపు తిరుపతి, నేరెళ్ళ సతీష్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, నక్క అనిల్, తాళ్ళ హరినాథ్, వినయ్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.



## సెల్ టవర్ నిర్మాణంపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండల కేంద్రంలోని కొత్తపేటలో సెల్ టవర్ నిర్మాణంపై స్థానికులు శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ఫిర్యాదు చేశారు. ఓ బిల్డింగ్ పై నిర్మాణం చేస్తున్న సెల్ టవర్ పనులు వెంటనే నిలిపివేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రజల ఇబ్బందుల దృష్ట్యా టవర్ పనులు నిలిపివేయడానికి చర్యలు తీసుకోవాలని స్థానిక పంచాయతీ శ్రీకాంత్ ను ఆదేశించారు.

## అయ్యప్ప ఆలయంలో వైభవంగా ప్రాణప్రతిష్ఠ

### ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** ఇల్లంతకుంట అయ్యప్పస్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో నిర్మించిన శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం వైభవంగా నిర్వహించిన ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప ఆలయ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. గురుస్వాములు, వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, గుడిసె అయిలయ్యయాదవ్, పార్టీ నాయకులు పసుల వెంకటయ్య, అంతగిరి వినయ్ కుమార్, మామిడి నరేష్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, మల్లేషం, కాసిపాక రమేశ్, శ్రీనివాస్, ఎం రాజు, చిట్టి ప్రదీప్ రెడ్డి, మధు, యశ్వంత్, సాయివర్మ తదితరులు పాల్గొన్నారు.



కలంజ్యోతి 3
శనివారం 08.02.2025 Local News



# వందశాతం పన్ను వసూలు చేయాలి

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



**కలంజ్యోతి, నిర్మల్ :** జిల్లాలోని పంచాయతీల్లో వందశాతం ఇంటి పన్ను వసూలు చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇంటి పన్ను వసూలు, వన మహోత్సవం, తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీలో ఇంటిపన్ను వసూలును త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న వేసవి కాలంలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో తాగునీటి సరఫరాపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చేతి పంపులు, బోరు బావుల పనితీరును పర్యవేక్షించి, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. తీవ్రమైన నీటి ఒత్తిడి గల మండలాలను గుర్తించి ఆయా మండలాల్లోని గ్రామాలలో నీటి సమస్యను అధిగమించేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి పన్ను వసూలు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో అన్ని రకాల వ్యాపారస్తుల వాణిజ్య లైసెన్సులను వంద శాతం పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభోత్సవం నాటికి గ్రామాల్లోని నర్సరీలో పెంచుతున్న మొక్కలను సిద్ధం చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శిస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పనులు సక్రమంగా జరుగుతున్నాయో? లేదో? తనిఖీ చేసి నివేదికలను పంపాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ గోవింద్, డీఆర్డీఓ విజయలక్ష్మి, డీపీఓ శ్రీనివాస్, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.




# ఓవరాక్షన్ చేయొద్దు!

- సుప్రీం అడ్వొకేట్ కు హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాస్ వార్నింగ్
- జనాన్ని రెచ్చగొడితే ఊరుకోం..
- అమీన్‌పూర్ లో ఘటన
- కోర్టులో కేసు ఉండగా ఎందుకు వచ్చారని ప్రశ్న

**కలంజ్యోతి, పటాన్ చెరు :** హైడ్రా మళ్లీ దూకుడు పెంచింది. నగరంలో వివిధ ప్రాంతాల్లో బాధితులతో సమావేశాలు, కట్టడాల కూల్చివేతలు చేపట్టడంతో ఉద్రిక్తత నెలకొంది. అమీన్ పూర్ మున్సిపాలిటీలో ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ సభ్యులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్లాట్ల కొలతలు, అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ప్లాట్ల కొనుగోలుదారులతో కూడా మాట్లాడారు. ఈ సందర్భంగా ఐలాపూర్ గ్రామ వాసి, సుప్రీం కోర్టు న్యాయవాది ముఖీమ్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ మధ్య వాగ్వాదం జరిగింది. ఐలాపూర్ భూములపై సుప్రీంకోర్టులో కేసు ఉండగా.. మీరెలా వస్తారంటూ కమిషనర్ ను ముఖీమ్ ప్రశ్నించారు. దాంతో రంగనాథ్ స్పందిస్తూ మీరు చెప్పేది చెప్పండి.. ఓవరాక్షన్ చేయొద్దంటూ లాయర్ పై మండిపడ్డారు. అమాయకులను రెచ్చగొట్టి లాభం పొందాలని చూస్తే ఊరుకోబోమని రంగనాథ్ లాయర్ కు వార్నింగ్ ఇచ్చారు. ఆ తర్వాత హైడ్రా కమిషనర్ కు బాధితులు తమ వాదనలు వినిపించారు.

**శంషాబాద్ లో అక్రమ హోర్డింగ్ లు తొలగింపు**

శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్, అక్రమ హోర్డింగ్ లను అధికారులు కూల్చివేశారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బంది పరిశీలిస్తున్నారు.

**చెరువుల్లో వ్యర్థాలు డంప్ చేస్తున్న టిప్పర్లు సీజ్**

నిర్మాణ రంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తున్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్ లో వ్యర్థాలు పోస్తున్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తున్న పొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. కూకట్ పల్లి నిజాంపేట మెయిన్ రోడ్డులో.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టిన నిర్మాణాలను హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. నిజాంపేట హోలిస్టిక్ ఆస్పత్రి వెనక భాగంలో ఆర్మీ ఉద్యోగికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలం చుట్టుపక్కల వాళ్లు పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టారు. ప్రహరీ కట్టేశారు. కొన్నేళ్లుగా ఈ విషయంపై ఆర్మీ ఉద్యోగి పోరాటం చేస్తున్నా ఎలాంటి ఫలితం లేదు. ఈ క్రమంలో ఆర్మీ ఉద్యోగి ఆధారాలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దాంతో విచారణ చేపట్టిన అధికారులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని నిర్ధారించి.. గురువారం అక్రమ కట్టడాలను కూల్చివేసి ఆర్మీ ఉద్యోగికి స్థలాన్ని అప్పగించారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల జవహరిపేట గ్రామంలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి బాబు పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన బామాండ్ల ఎల్లవ్వ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని బీటీఆర్ ఫౌండేషన్ ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పేదలకు ఏ కష్టం వచ్చినా ఎల్లప్పుడు మీకు మేము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఎల్లా రాజు, మంకాలి బాబూ, కాంపెల్లి స్వామి, గజ్జల శ్రీనివాస్, కంపెల్లి రాజు, మంద గంగయ్య, కాంపెల్లి మహేశ్ , చిపెల్లి శంకర్, సుదగోని స్వామీ, బోయిని శ్రీకాంత్, చిపెల్లి లావణ్య, బోయిని లస్మవ్వ, తేజ, బిట్టు, మహేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి వాసులు కేసిరెడ్డి బల్ రెడ్డి కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడ. అతడికి ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్పందించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ.2,50,000ల సీఎం సహాయనిధి ఎల్వోసీని మంజూరు చేయించి, సంబంధిత పత్రాలను బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అంజాద్, పద్మ రావు, మోహన్, ఎన్ఎస్ యూఐ నాయకులు గొంగుల నవీన్ పాల్గొన్నారు.



భారత్‌ను అవమానించిన

# ట్రంపు ప్రభుత్వం

## సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా

**కలంజ్యోతి, హైదరాబాద్ :** ట్రంపు ప్రభుత్వం భారత్ ను భారతీయులను బహిష్కరించి తీవ్రంగా అవమానించిందని, ఇది అమెరికా అహంకారానికి నిదర్శనమని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా దుయబట్టారు. ఆ దేశ అభివృద్ధిలో భాగస్వాములైన భారతీయులకు సంకెళ్లు, గొలుసులు వేసి తరలించిన తీరు భారతదేశాన్ని అగౌరపరిచిందన్నారు. ఇది ఫాసిస్ట్ చర్యల్లో భాగమేనన్నారు. డోనాల్డ్ ట్రంప్ పాలనలో భారతీయుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన నేపథ్యంలో మోదీ ప్రభుత్వ వైఖరి ప్రజలకు తల వంపులు తీసుకువచ్చేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ఫ్లోర్ లీడర్ రాజారామ్ సింగ్ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌కు లేఖ రాశారని వెల్లడించారు. పార్లమెంట్ లో ఇండియా కూటమి ఎంపీలతో కలిసి లిబరేషన్ ఎంపీలు రాజారాంసింగ్, సుధామ ప్రసాద్ నిరసన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఈ ఘటనపై పార్లమెంట్‌లో మోదీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం ట్రంప్ అమెరికా వైపు నిలబడుతుందా? లేదా మన దేశ ప్రజలకు అండగా నిలుస్తుందా? అనేది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

# డీటీసీ ఇంటిపై ఏసీబీ సోదాలు

## వెలుగులోకి భారీ అవినీతి

**కలంజ్యోతి, హైదరాబాద్ :** ట్రాన్స్ పోర్ట్ శాఖ డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్ అక్రమ ఆస్తుల కేసులో చిక్కుకున్నారు. శ్రీనివాస్ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని ఆరోపణలపై ఏసీబీ అధికారులు హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, జగిత్యాల, ఇతర ప్రాంతాల్లోని శ్రీనివాస్ బంధువుల ఇళ్లలో సోదాలు చేపట్టారు. ఏకకాలంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, జగిత్యాల సహా మొత్తం 8 ప్రదేశాల్లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో పుప్పాల శ్రీనివాస్ పెద్ద ఎత్తున అక్రమ ఆస్తులు కూడబెట్టినట్లు తెలిసింది. ఇప్పటి వరకు ఏసీబీ అధికారులు రూ.50 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు.



# అంతా మా ఇష్టం!

- ముడుపులు అందకుంటే సీజ్..
- అందితే కాముష్..
- గత నెల 25న షెడ్ సీజ్
- ఫిబ్రవరి 1న పున ప్రారంభం
- గాజుల రామారంలో అక్రమ షెడ్‌పై చర్యలు శూన్యం



**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** 'ఎవరూ ఏం అనుకుం టే మాకేంటి మాకు అందే ముడుపులు అందితే చాలు' అన్నట్టుగా ఉంది గాజులరామారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు.! వారికి ఆమ్యామ్యాలు అందకుంటే అక్రమ నిర్మాణాలను సీజ్ చేస్తున్నట్టుగా నటిస్తూ వారి చల్లని ఆశీస్సులు ఉంటే సీజ్ చేసిన అదే అక్రమ నిర్మాణం వెనువెంటనే సక్రమం అయ్యేలా సదరు నిర్మాణదారులకు అండగ ఉంటూ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు తమ రూటేసప 'రేటు' అన్నట్టుగా విధులు నిర్వహిస్తున్నారు! ప్రధానంగా సర్కిల్ పరిధిలోని గాజులరామారంలో ఎలాంటి అనుమతులు లేని ఓ భారీ అక్రమ షెడ్ పై అధికారులు నామమాత్రం చర్యలు తీసుకున్న విధానం పట్ల స్థానికంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గాజుల రామారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి ఏమేర జరుగుతుందో ఆ షెడ్ దగ్గర అధికారులు వ్యవహరించిన తీరు స్పష్టం అవుతుంది.

### ముడుపులు ఏపాటి ముట్టాయో?

గాజుల రామారం చౌరస్తా నుంచి దేవేందర్ నగర్ వెళ్లే ప్రధాన రహదారిలో ఎల్ఎన్ బార్ ఎదురుగా ఓ భారీ షెడ్ నిర్మాణ పనులు నెల రోజులుగా నిర్వీరామంగా జరుతున్నాయి. ఎలాంటి నిబంధనలు పాటించకుండా, ఎలాంటి అనుమతి లేకుండా షెడ్ నిర్మాణం చేపడుతున్నా అధికారులు షెడ్ నిర్మాణం పూర్తయ్యే వరకు అటువైపు కన్నెత్తి చూడలేదు. ఆ షెడ్ పై చర్యలు తీసుకోవాలని పలువురు లిఖితపూర్వక ఫిర్యాదు చేయగా.. పలు పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. ఇక తప్పదన్నట్టుగా మమ అనిపించేలా జనవరి 25 న అనుమతి లేని షెడ్ సీజ్ చేస్తున్నామంటూ సదరు నిర్మాణం దగ్గర జీహెచ్ఎంసీ అధికారులు ఫ్లెక్సీ పెట్టి ఆ షెడ్ ను సీజ్ చేశారు. వారం రోజుల్లో ఏం జరిగిందో? ఏమో గానీ జీహెచ్ఎంసీ అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ఫ్లెక్సీ చించివేసి షెడ్ ఓపెన్ చేసి దర్జాగా వ్యాపార వ్యవహారాలు కొనసాగిస్తున్నారు!

### ఉన్నతాధికారులు స్పందించాలి

టౌన్ ప్లానింగ్ విభాగాన్ని తమ జేబు సంస్థలాగ అక్రమ మార్గంలో తమకు ఆదాయం తెచ్చే బంగారు బాతులా మార్చి గాజులరామరం టౌన్ ప్లానింగ్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ దృష్టిసారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గాజుల రామారం సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు సక్రమం ఎలా అయిందో చెప్పాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో అని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ప్రతి నిర్మాణదారుడు ప్రభుత్వ అనుమతి పొందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కుంభమేళలో పాక్ హిందువులు



**ప్రయాగ్ రాజ్ :** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకైన మహాకుంభమేళా అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నది. ఉత్తరప్రదేశ్ లోని ప్రయోగరాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు భారీగా తరలి వస్తున్నారు ఈ నేపథ్యంలోనే ఆధ్యాత్మిక వేడుకైన మహాకుంభమేళా లో పాల్గొనేందుకు పాకిస్థాన్ నుంచి 68 మంది హిందువులు ప్రయాగ్ రాజ్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో త్రివేణి సంగమంలో స్నానం ఆచరించారు. వారు మాట్లాడుతూ తమది సింధ్ ప్రావిన్స్ అని, 144 ఏళ్లకు ఓసారి వచ్చే ఈ మహత్తర సందర్భాన్ని మిస్ చేసుకోలేక భారత్‌కు వచ్చామని తెలిపారు. ఈ క్రమంలో హరిద్వార్‌కు వెళ్లి మా పూర్వీకుల అస్థికల్ని గంగలో కలిపామని తెలిపారు. మా మతం గొప్పతనాన్ని తొలిసారిగా మరింత లోతుగా అర్థం చేరుకోగలుగుతున్నామన్నారు.



# ఆర్డనరీ అమ్మాయి నుంచి ఎక్స్ ట్రా ఆర్డనరీ బ్యూటీగా..

హీరోయిన్ గా అవకాశాలు అందుకోవడం అంటే అంత ఈజీ కాదు. అవకాశం అందుకున్న తర్వాత హీరోయిన్ గా నిలబడటం కూడా కష్టమే.. చాలా మంది హీరోయిన్స్ గా అవకాశాలు అందుకోకముందు పలు సినిమాల్లో చిన్నచిన్న పాత్రల్లో కనిపించి ఆకట్టుకున్నారు. కొంతమంది సైడ్ డాన్సర్ గా చేస్తే మరికొంతమంది హీరోయిన్స్ ఫ్రెండ్ రోల్స్ చేసిన వారు కూడా ఉన్నారు. అలాంటి వారిలో పైన కనిపిస్తున్న హీరోయిన్ ఒకరు. ఆమె మేకోవర్ చూస్తే అందరూ నోరెళ్లబెట్టాల్సిందే. ఆమె ఎవరో కనిపెట్టారా.? సూపర్ స్టార్ రజినీకాంత్ కబాలి సినిమాలో సూపర్ స్టార్ కూతురిగా నటించింది ఈ ముద్దుగుమ్మ. అందం అభినయం ఉన్నా.. ధన్సికాకు అదృష్టం మాత్రం కలిసి రావడం లేదు. ఈ అమ్మడు నటించిన సినిమాలు అంతగా ఆకట్టుకోలేకపోతున్నాయి. టాలీవుడ్ లో ఈ చిన్నది వాలుజడ, షికారు, అంతిమ తీర్పు వంటి సినిమాలు చేసింది. కానీ అంతగా క్రేజ్ రాలేదు. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ షేర్ చేసే ఫొటోలకు మంచి డిమాండ్ ఉంది. నెటిజన్స్ ను తన అందంతో ఆకట్టుకుంటుంది ఈ వయ్యారి. కాగా పైన కనిపిస్తున్న ఫొటోకు సంబంధించిన వీడియో వైరల్ గా మారడంతో అందరు షాక్ అవుతున్నారు.

